క్లుప్తంగా

గ్రంథాలయానికి మైక్‌సెట్ వితరణ



మైక్ అందజేస్తున్న సూర శ్రీనివాసరావు

ఎచ్చెర్ల క్యాంపస్: మండలంలోని ధర్మవరం గ్రంథాలయానికి కుశాలపురం గ్రామానికి చెందిన వ్యాపారవేత్త సూర శ్రీనివాసరావు బ్యాటరీ వైర్‌లెస్ మైక్‌ను శుక్రవారం అందజేశారు. విద్యార్థులు, పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి మలిపెద్ది చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ముగిసిన ఆలయ ప్రతిష్టాపనోత్సవాలు



మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

జి.సిగడాం: మండలంలోని జాడ గ్రామంలో పార్వతమ్మ పేరంటాల ఆలయ ప్రతిష్టాపన మహోత్సవం శుక్రవారం అంగరంగవైభవంగా నిర్వహించారు. ఆఖరి రోజు కావడంతో భారీ సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక వ్రతాల అనంతరం మధ్యాహ్నం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

ఆకట్టుకున్న మ్యాజిక్ షో



మ్యాజిక్ షో నిర్వహిస్తున్న మెజీషియన్ శ్రీనివాసరావు

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో జాతీయ సమైక్యతా లక్ష్యంగా శ్రీ కళాకాంత్ ఫౌండేషన్ రెండో రోజూ కార్యక్రమాలు కొనసాగించింది. మెజీషియన్ శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన మ్యాజిక్ షోను వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు ప్రారంభించారు. వినోదం, విజ్ఞానం, మూఢ నమ్మకాలు ప్రభావం వంటి అంశాలపై కొనసాగిన మ్యాజిక్ షో ఆద్యంతం అలరించింది. అనంతరం వ్యాసరచన, వక్తృత్వం, పాటలు, చిత్రలేఖనం పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ సీహెచ్‌ఏ రాజేంద్రప్రసాద్, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ రమణమూర్తి, సంస్థ ప్రతినిధి కె.వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఘనంగా సింహాద్రి అప్పన్న సంబరాలు



పూజలు చేస్తున్న గ్రామస్తులు

లావేరు: మండలంలోని లక్ష్మీపురంలో శుక్రవారం సింహాద్రి అప్పన్న స్వామి సంబరాలు ఘనంగా జరిగాయి. ప్రతి ఏడేళ్లకు సంబరాలు నిర్వహించడం ఆనవాయితీ. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన తప్పెటగుళ్లు, జానపద నృత్య ప్రదర్శనలు అలరించాయి.

మహిళా శక్తి గొప్పది



మహిళకు బహుమతి అందిస్తున్న నిర్వాహకులు

శ్రీకాకుళం కల్చరల్: మహిళా శక్తి ఎంతో గొప్పదని, అన్నీ తానై ఈ ప్రపంచాన్నే నడిపిస్తోందని రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు అన్నారు. జనరిక్ మెడికల్ స్టోర్స్ వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం రెడ్‌క్రాస్ కుట్టు శిక్షణా కేంద్రంలో మహిళలకు జనరిక్ మందులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనరిక్ మందులు చాలా నాణ్యమైనవని, తక్కువ ధరకే లభిస్తాయని చెప్పారు. యోగా రామారావు మాట్లాడుతూ శరీరానికి వ్యాయామం చాలా అవసరమన్నారు. అనంతరం జనరిక్ మందులు కొనుగోలు ప్రోత్సహిస్తున్న ఐదుగురు మహిళలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో కె.సత్యనారాయణ, చిన్మయరావు, బి.శ్రీధర్, ప్రియాంక, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా పట్టభద్రుల

ఎన్నికల ఏర్పాట్లు

- శ్రీకాకుళం పరిధిలో 10 పోలింగ్ కేంద్రాలు
- ఓటర్లకు స్లిప్పుల పంపిణీ ప్రారంభం



పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న అధికారులు, పోలీసులు

శ్రీకాకుళం రూరల్: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల నిర్వహణకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎలక్షన్, రెవెన్యూ, పోలీసు అధికారులు సర్వే నిర్వహించి శ్రీకాకుళం రూరల్ మండల పరిధిలో పది పోలింగ్ కేంద్రాలను ఎంపిక చేశారు. ఇప్పటికే బరిలో ఉన్న అభ్యర్థుల జాబితాతో ఫారం 7బీని నోటీసు బోర్డుల్లో పొందుపరిచారు. అప్రూవల్ చేసిన ఓటర్ లిస్టులోని ఓటర్లకు రెండు రోజులుగా బీఎల్‌ఓలకు, వార్డు రెవెన్యూ సెక్రటరీలకు స్లిప్పులు అందజేస్తున్నారు. ఓటరు స్లిప్పులు అందకపోతే సంబంధిత వీఆర్వోలను సంప్రదించేలా ఫోన్ నంబర్లను సైతం అందుబాటులో ఉంచారు. శ్రీకాకుళం రూరల్ పరిధిలోని పట్టభద్రులు తమ ఓటు హక్కును పీఎస్‌ఎన్‌ఎం హైస్కూలు, శ్రీకాకుళం అర్బన్ ఓటర్లు ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల, ఎన్‌టీఆర్ మున్సిపల్ హైస్కూల్, గరల్స్ హైస్కూల్, టీపీఎం హైస్కూల్ కేంద్రాలను కేటాయించారు. వీటిన్నింటినీ శుక్రవారం మండల మెజిస్ట్రేట్ ఎన్.వెంకట్రావు, ఎలక్షన్ డీటీ మురళీ, వన్‌టౌన్ సీఐ సన్యాసినాయుడు, టూటౌన్ ఎస్‌ఐలు పరిశీలించారు.

సచివాలయ వీఆర్వోల కేటాయింపు..

పట్టభద్రుల ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్నవారికి స్లిప్పులు పంపిణీ చేసేందుకు సచివాలయాల వారీగా వీఆర్వోలను కేటాయించారు.

వి.గణేష్ ప్రసాద్ (శ్రీకాకుళం రూరల్)	9989114000	డీసీసీబీ కాలనీ సచివాలయం
పి.రాజశేఖర్ (శ్రీకాకుళం రూరల్)	9177161367	డీసీసీబీ కాలనీ సచివాలయం
బి.రామ్‌జీ (శ్రీకాకుళం అర్బన్)	9866701352	శాంతినగర్ కాలనీ సచివాలయం
బి.వి.ఆర్.విశ్వేశ్వరరావు(శ్రీకాకుళం అర్బన్)	9441349599	రిమ్స్ రోడ్ సచివాలయం
టి.రాము (శ్రీకాకుళం అర్బన్)	9010137271	బలగ సచివాలయం
జి.పురుషోత్తం (శ్రీకాకుళం అర్బన్)	7729035856	గుజరాతీపేట
టి.యశ్వంత్ (శ్రీకాకుళం అర్బన్)	9701387239	మండలవీధి
ఎ.తవుడు (శ్రీకాకుళం అర్బన్)	9550526914	సీబీరోడ్
డి.పాపారావు (శ్రీకాకుళం అర్బన్)	9346148655	మహాలక్ష్మీనగర్ కాలనీ
కె.కె ప్రసాద్ (శ్రీకాకుళం అర్బన్)	9440191235	ఏడురోడ్ల జంక్షన్

ఓటు స్లిప్పులు అందజేస్తున్నాం



ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అప్రూవల్ చేసిన పట్టభద్రుల ఓట్లు మండలంలో 9217 నమోదయ్యాయి. వీటి సంబంధించిన స్లిప్పులను బీఎల్‌ఓలు, వీఆర్వోలు ద్వారా ఆయా సచివాలయం పరిధిలోని పట్టభద్రులకు అందిస్తున్నాం. ఎవరికైనా ఓటు స్లిప్పులు రాకపోతే సంబంధిత వీఆర్వోలను సంప్రదించవచ్చు.

– ఎన్.వెంకటరావు, తహశీల్దార్

ఉత్తరాంధ్ర అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి కె.వి.అప్పారావు

శ్రీకాకుళం అర్బన్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ మద్దతు ఎమ్మెల్సీ అభ్యర్థి కె.వి.అప్పారావు (కొణతాల వెంకట శ్రీనివాస్) కోరారు. నగరంలోని ఇందిరా విజ్ఞాన భవన్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వలసల నిర్మూలనకు తనవంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు.

రాహుల్ గాంధీ నాయకత్వం కోసం దేశం ఎదురు చూస్తుందని, కాంగ్రెస్ పాలనలోనే ప్రజలు ప్రశాంతంగా ఉంటారని పేర్కొన్నారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు బొడ్డేపల్లి సత్యవతి, సనపల అన్నాజీరావు, పైడి నాగభూషణం, గంప గోవిందరాజు, వి శ్రీనివాసరావు, జి శ్రీనివాస్, సయ్యద్ అబీద, పరదేశి, లక్కినేని నారాయణ రావు, కొత్తకోట సింహాద్రినాయుడు, కొత్తకోట లక్ష్మి, తెంబూరి మధుసూదన్‌రావు, కొత్తకోట ఈశ్వరి, బొత్స రమణ, టి శాంతారావు, బసవ షణ్ముఖరావు పాల్గొన్నారు.

ఓటీ డ్యూటీలు రద్దు చేయాలి



కాంప్లెక్స్ ఆవరణలో ధర్నా చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

శ్రీకాకుళం అర్బన్: రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఆర్టీసీ శ్రీకాకుళం రెండో డిపోలో మాత్రమే 20 ఓటీ డ్యూటీలు వేస్తున్నారని, వీటిని తక్షణమే రద్దు చేయాలని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ కార్యదర్శి బి.కె.మూర్తి డిమాండ్ చేశారు. రెండో డిపోలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సెప్టెంబరు నుంచి ఉద్యోగులకు ఓటీలు, ఇతర అలవెన్స్‌లు రావడం లేదన్నారు. సమస్యలు పరిష్కరించాలని యాజమాన్యాన్ని కోరినా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ఆర్టీసీ ఉద్యోగులకు కూడా 8 గంటల పనివిధానం అమలు చేయాలన్నారు. తాము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, యాజమాన్యం అనుసరిస్తున్న విధానాలే నిరసనకు కారణమని స్పష్టం చేశారు. ఆర్టీసీ వైఎస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పి.నవీన్‌కుమార్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని నిరసన చేపడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ధర్నాలో ఆర్టీసీ జేఏసీ ప్రతినిధులు జి.త్రినాథ్, కె.బాబూరావు, పి.నానాజీ, కె.గోవిందరావు, ఎస్.వి.రమణ, కె.బి.రావు, బి.జయదేవ్, ఎం.టి.వి.రావు, ఎస్.వి.రావు, కె.బి.రావు, ఎస్.జోగారావు, ఎస్ఎస్ రావు, బి.ఎస్.బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ అమలుపై నిఘా



జి.సిగడాం పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న జేసీ నవీన్

జి.సిగడాం: ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలకు సంబంధించి జి.సిగడాం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మౌలిక సదుపాయాలను జాయింట్ కలెక్టర్ మల్లారపు నవీన్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13న ఎన్నిక జరిగే సమయంలో విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు పక్కాగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కోడ్ అమలుపై నిఘా పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు, ఎంపీడీఓ ఎస్.శ్రీనివాసరావు, ఆర్ఐ రామచంద్రరావు, వీఆర్‌ఓలు భూపతి నర్సింగరావు, సిరుగుడు వినోద్, సాయికుమార్, హెచ్ఎం సీర రాము తదితరులు పాల్గొన్నారు.

జేసీఐ అసోసియేషన్ చైర్మన్‌గా ఉమామహేశ్వరరావు



ఉమామహేశ్వరరావును అభినందిస్తున్న సభ్యులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): మూడు దశాబ్దాలుగా శ్రీకాకుళం జేసీఐ ద్వారా విశిష్ట సేవలందించిన పోలుమహంతి ఉమామహేశ్వరరావుని చైర్మన్‌గా ఎన్నుకున్నారు. శ్రీకాకుళం నగరంలో ఓ హోటల్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జేసీఐ జోన్ వైస్ ప్రెసిడెంట్ హరికుమార్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు పారితోషికం అందించడం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో సాయం చేయడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో జేసీస్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. కార్యక్రమంలో వ్యవస్థాపకులు జామి భీమశంకరరావు, జేసీఐ సెనేటర్ నటుకుల మోహన్, ఎం.సత్యనారాయణ, శివప్రసాద్, మల్లిక్, అశోక్, చంద్రశేఖర్, భారతి రమేష్, పాలిశెట్టి మధుబాబు, వెంకటరావు, నర్సునాయుడు, కె.ఎల్.ప్రసాద్, హబీబ్, పన్నాల నర్సింహమూర్తి, అంధవరపు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ సంచిక ఆవిష్కరణ



మాసపత్రికను ఆవిష్కరిస్తున్న సభ్యులు

జి.సిగడాం: ఏపీటీఎఫ్ మాసపత్రిక 75 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం పెంట ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రత్యేక సంచికను సంఘ జిల్లా అధ్యక్షుడు మజ్జి మదన్‌మోహన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు కాయల రమేష్, కిల్లారి వెంకటరమణ, బొల్లా శ్రీనివాసరావు, పిట్టా అప్పారావు, కోనా నారాయణప్పడు, మక్క శ్రీరాములు, ధర్మారావు, గొర్లె శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలు మృతి



మృతిచెందిన యాచకురాలు

శ్రీకాకుళం క్రైమ్ : పట్టణంలోని జీటీరోడ్డు సమీపంలో కొంతకాలంగా భిక్షాటన చేస్తూ జీవిస్తున్న గుర్తు తెలియని వృద్ధురాలు మృతిచెందినట్లు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ-2 ఎం.ప్రవళిక తెలిపారు. గత నెల 20న జీటీరోడ్డులోని షాపింగ్‌మాల్ ఎదురుగా భిక్షాటన చేస్తున్న వృద్ధురాలు స్పృహతప్పి పడిపోవడంతో పోలీసులు, చంపాగల్లివీధి సచివాలయ వీఆర్వో బరాటం నాగేశ్వరరావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనాథ అని తెలియడంతో 108 అంబులెన్సులో రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందినట్లు వీఆర్వో ధ్రువీకరించడంతో కేసు నమోదు చేశామని ఎస్ఐ చెప్పారు.

రజతంతో మెరిసిన అశ్విని



కరాటే క్రీడాకారిణిని అభినందిస్తున్న కళాశాల ప్రతినిధులు

శ్రీకాకుళం న్యూకాలనీ: 2వ జాతీయస్థాయి కరాటే చాంపియన్‌షిప్-2023 పోటీల్లో శ్రీకాకుళం కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన సెకెండియర్ విద్యార్థిని బంకి అశ్విని సత్తాచాటింది. బోధిధర్మ సన్‌లైన్స్ మార్షల్ ఆర్ట్స్ ఫౌండేషన్ ఇచ్ఛాపురం వేదికగా నిర్వహించిన పోటీల్లో 43 కేజీల విభాగంలో అశ్విని రజత పతకం సాధించింది. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ బరాటం శ్రీనివాస చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె.శివశంకర్, వైస్ ప్రిన్సిపాల్ డి.వెంకటఅప్పారావు, ఎన్ఎస్ఎస్ ఏపీవో ఎమ్.మౌనిక, కోచ్ జానీ మాస్టర్ విద్యార్థినిని శుక్రవారం అభినందించారు.

కాలేజీలో ఎన్నికల ప్రచారం

ఎచ్చెర్ల క్యాంపస్: టీడీపీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు తరఫున ఆ పార్టీ నాయకులు శుక్రవారం చిలకపాలెంలోని శ్రీశివానీ ఇంజినీరింగ్ కాలేజీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ మంత్రి కళావెంకటరావు మాట్లాడుతూ తమ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు గుత్తుల సాయి, నాయకులు బెందు మల్లేశ్వరరావు, అన్నెపు భువనేశ్వరరావు పాల్గొన్నారు.

సేవాభావం అలవరుచుకోవాలి



నిరుపేదలకు దుప్పట్లు, ప్లేట్లు పంపిణీ చేస్తున్న కమిషనర్ ఓబులేసు, సంస్థ ప్రతినిధులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ప్రార్థించే పెదవుల కన్నా. .సాయం చేసే చేతులు మిన్న అని మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని కలెక్టర్ బంగ్లా సమీపంలో ది న్యూఫ్రెండ్స్ ఆఫ్ ది ఎర్త్ వలంటరీ ఆర్గనైజేషన్ 25వ వార్షికోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 30 మంది వృద్ధులకు స్టీల్ ప్లేట్లు, దుప్పట్లు అందించారు. సంస్థ వ్యవస్థాపకుడు, సీనియర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ పట్నాయక్ మాట్లాడుతూ 25 ఏళ్లుగా ఉచిత వైద్య శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

కార్యక్రమంలో సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ పోలుమహంతి ఉమామహేశ్వరరావు, ఇండియన్ రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహన్‌రావు, శిక్షకరణ కార్పొరేషన్ డైరెక్టర్ సదాశివుని కృష్ణ, డాక్టర్ వినీలబాయ్ పట్నాయక్, చేబ్రోలు సురేష్‌కుమార్, డాక్టర్ రేగులవలస ఆర్యన్‌కుమార్, కేహెచ్ శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ కర్నేన పద్మావతి, కొంక్యాణ మురళీధర్‌రావు, కర్నేన హరిబాబు ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

సుధాకర్‌ను ఎమ్మెల్సీగా గెలిపిద్దాం



జి.సిగడాం: మాట్లాడుతున్న పిన్నింటి సాయికుమార్

జి.సిగడాం: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మద్దతు అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను ఎమ్మెల్సీగా గెలిపిద్దామని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం సంతవురిటి, జి.సిగడాం, ఎందువ, బాతువ, డీఆర్‌వలస గ్రామాల్లో పట్టభద్రులను కలిసి ప్రచారం చేపట్టారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ సమన్వయంతో మెలిగి సుధాకర్ గెలుపునకు కృషి చేయాలన్నారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలన్నారు. కార్యక్రమంలో మండల బూత్ కన్వీనర్ ఆబోతుల జగన్నాథం, విశ్రాంతి ఉపాధ్యాయులు చందనాల రామకృష్ణ రంగారావు, వైఎస్సార్ సీపీ నాయకులు నక్క శశిభూషణనాయుడు, వెలిది సాయిరాం, ఎస్.చండీప్రసాద్, పిన్నింటి రామినాయుడు, మజ్జి రమణ, నాయన లక్ష్మణరెడ్డి, తులసీ, సత్తెబాబు, గొల్వె రాములు, కింజరాపు మల్లేశ్వరరావు, నక్క కోటేశ్వరరావు, పల్లెటి సన్యాసిరావు, బూటు అప్పారావు, కుమరాపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: వైఎస్సార్ సీపీ మద్దతుతో ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్న సీతంరాజు సుధాకర్‌ను మొదటి ప్రాధాన్యతా ఓటుతో గెలిపించాలని ఎంపీపీ మొదలవలస చిరంజీవి, ధర్మవరం సర్పంచ్ అల్లు కన్నబాబు కోరారు. ఫరీదుపేట, ధర్మవరం గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

రెండు పూటలా పనిచేస్తే 'ఉపాధి' గిట్టుబాటు



ఏపీడీని అభినందిస్తున్న సిబ్బంది

జి.సిగడాం: రెండు పూటలా ఉపాధి పని చేస్తే వేతనం గిట్టుబాటు అవుతుందని ఏపీడీ లోకేష్ అన్నారు. శుక్రవారం జి.సిగడాంలో ఆయన మాట్లాడుతూ అంకితభావంతో సిబ్బంది విధులు నిర్వర్తించాలన్నారు. ప్రతి వేతనదారుడికి కనీసం రూ.257 వచ్చేలా పనులు చేయించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ చోళ్ల సత్యనారాయణ, ఈసీ గేదెల పురుషోత్తంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాల పరిశీలన



లావేరు హైస్కూల్లో విద్యార్థులకు భోజనాలు వడ్డిస్తున్న డీఈఓ పగడాలమ్మ

లావేరు: లావేరు హైస్కూల్, భీమునిపాలెం ప్రాథమిక పాఠశాలను శుక్రవారం డీఈఓ జి.పగడాలమ్మ సందర్శించారు. విద్యాసామర్థ్యాలను పరిశీలించారు. ట్యాబ్‌ల వినియోగంపై ఎనిమిదో తరగతి విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులకు జరుగుతున్న ఆన్‌లైన్ టెస్టును పరిశీలించారు. జగనన్న గోరుముద్ద పథకం అమలు పరిశీలించి విద్యార్థులకు భోజనాలు వడ్డించారు. పాఠ్య ప్రణాళికలు, డైరీ, నోట్స్‌లను వెంటనే అప్‌డేట్ చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎల్.ఈశ్వరరావు, ఎంఐఎస్ మండల కోఆర్డినేటర్ జి.చంద్రశేఖర్, హెచ్ఎంలు పటాన్న రాజారావు, బి.మోహనరావు, సీఆర్‌పీ కె.పద్మావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

రణస్థలం: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) రణస్థలం మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కిషోర్‌కుమార్, పరిశీలకుడు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎస్.నారాయణరావు తెలిపారు. జె.ఆర్.పురం ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన ఈ ఎన్నికలో గౌరవ అధ్యక్షునిగా డి.కోటేశ్వరరావు, అధ్యక్షునిగా ఎల్.కోదండరామయ్య, ప్రధాన కార్యదర్శిగా టి.శంకరరావు, సహాధ్యక్షులుగా ఆర్.రాంప్రసాద్, ఐ.వెంకటేశ్వరి, కోశాధికారిగా డి.కుమారస్వామి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా జె.రవి, సీపీఎస్ కన్వీనర్‌గా టి.కామేశ్వరరావు ఎన్నికైనట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

సంతోషిమాతకు విశేష పూజలు



శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలోని సంతోషిమాత అమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు మోదుకూరి కిరణ్‌శర్మ నేతృత్వంలో అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో పూజలు చేసి ఉద్యాపనులు, మహానివేదన, మహా హారతి నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

పూజలందుకుంటున్న సంతోషిమాత